నేటి ఫోకస్ న్యూస్
అను నిత్యం...ప్రజా పక్షం...
తెలుగు డిజిటల్ దినపత్రిక
తెలంగాణ జిల్లాలు
బుధవారం 25, అక్టోబర్ 2023
పేజీలు: 04





# అంబరాన్నంటిన రావణ వధ సంబరాలు

- శక్తి స్థల్‌కు భారీగా తరలివచ్చిన జనం
- మన సంస్కృతి సంప్రదాయాలను కాపాడుకోవాలి..
- రాష్ట్ర పంచాయతీ రాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు

తొర్రూర్, (నేటి ఫోకస్‌న్యూస్)-అక్టోబర్ 24:

పట్టణ కేంద్రంలోని అన్నారం రోడ్డు శక్తి స్థలం వద్ద ఉత్సవ్ కల్చరల్ అండ్ డెవలప్మెంట్ సొసైటీ వ్యవస్థాపక అధ్యక్షుడు డాక్టర్ పోనుగోటి సోమేశ్వరరావు ఆధ్వర్యంలో సోమవారం రాత్రి రావణాసుర వద వేడుకలు అంగరంగ వైభవంగా కొనసాగాయి. తారా జువ్వల వెలుగులు, జబర్దస్త్ కళాకారులప్రదర్శనలు, పాండవ నృత్య అకాడమీ ఆధ్వర్యంలో క్లాసికల్ డాన్స్, శ్రావణ్ ఈవెంట్ బృందం మిగతా 2లో..



## సీఎం సభా స్థలంలో ఏర్పాట్లు పరిశీలించిన ఎర్రబెల్లి

వర్ధన్నపేట, (నేటి ఫోకస్‌న్యూస్)-అక్టోబర్ 24:

వర్ధన్నపేట నియోజకవర్గంలో ఈ నెల 27 జరిగే ప్రజా ఆశీర్వాద సభకు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు వస్తున్న నేపథ్యంలో వర్ధన్నపేట ఎమ్మెల్యే ఆరూరి రమేష్ తో కలిసి పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి మంచినీటి సరఫరా శాఖల మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు, భట్టుపల్లిలో సభ మిగతా 2లో..





## కోమటికుంటలో కాంగ్రెస్ ఖాళీ

- ఎమ్మెల్యే గువ్వల సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరిన 100 మంది కాంగ్రెస్ కార్యకర్తలు
- అచ్చంపేట గడ్డపై బాలరాజన్నను హ్యాట్రిక్‌తో గెలిపించుకుంటాం

ఉమ్మడి మహబూబ్నగర్ ప్రతినిధి (నేటి ఫోకస్‌న్యూస్)-చారగొండ వెంకటేష్ అక్టోబర్ 24:

అచ్చంపేట నియోజకవర్గం లింగాల మండల పరిధిలోని కోమటికుంట గ్రామానికి చెందిన 100మంది కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా అధ్యక్షుడు మిగతా 2లో..

## అంబరాన్నంటిన రావణాసుర వధ

# సంబరాలు

(మొదటిపేజీ తరువాయి..)

ఆధ్వర్యంలో డ్యాన్సులు ఎంతగానో ఆకట్టుకున్నాయి. ముఖ్య అతిథిగా రాష్ట్ర పంచాయతీ శాఖ రాజ్ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు హాజరై మాట్లాడుతూ భారతీయ సంస్కృతి సాంప్రదాయాలను పరిరక్షించుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. నాడు సమాజ పరిరక్షణ కోసం శ్రీరాముడు రావణాసురుడిని వధించి లోక కళ్యాణం కోసం పాటు పాడడం జరిగిందన్నారు. నేటి ఆధునిక సమాజంలో ప్రజలు చెడు మార్గాల వైపు వెళ్లకుండా, చెడ్డవాళ్లను ఆదరించకుండా మంచి మార్గంలో ప్రయాణించాలని కోరారు. తొర్రూర్ పట్టణాన్ని అన్ని రంగాల్లో ముందు నిలపడం కోసం నిరంతరం పనిచేస్తున్నట్లు తెలిపారు. గతంలో తొర్రూర్ .. ప్రస్తుతం తొర్రూర్ పట్టణానికి ఎంతో వ్యత్యాసం ఉందన్నారు. ఎలక్షన్ కోడ్ మూలంగా పనుల నిర్వహణలో కొంత ఆలస్యం జరిగినప్పటికీ ఇంకా పూర్తి కావాల్సిన అభివృద్ధి పనులు అనేకం ఉన్నాయన్నారు. రాష్ట్రంలోనే తొర్రూర్ ను మోడల్ మున్సిపల్‌గా మార్చడం కోసం కృషి చేస్తున్నట్లు తెలిపారు. ప్రజలంతా మరోసారి తనకు ఆశీర్వాదం అందించాలని పిలుపునిచ్చారు. 20 ఏళ్లుగా నిరంతరాయంగా డాక్టర్ పొనుగోటి సోమేశ్వరరావు ఆధ్వర్యంలో రావణాసుర వధ వేడుకలను నిర్వహించడం అభినందనీయమని కొనియాడారు.వందేమాతరం ఫౌండేషన్ డైరెక్టర్ రవీంద్ర మాట్లాడుతూ పండుగ సమయాల్లో మనుషుల మధ్య మరింత అనుబంధాన్ని పెంచే విధంగా సంస్కృతి పట్ల గౌరవం పెంపొందించే విధంగా వేడుకలను కొనసాగించడం హర్షినియమన్నారు. జబర్దస్త్ కళాకారుడు రాజమౌళి, ప్రముఖ యాంకర్ రాములమ్మ వేడుకల్లో ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. ఈ కార్యక్రమంలో తొర్రూర్ మున్సిపల్ చైర్మన్ మంగళపల్లి రామచంద్రయ్య, వైస్ చైర్మన్ జినుగ సురేందర్ రెడ్డి, పిఎసిఎస్ చైర్మన్ కాకిరాల హరిప్రసాద్, ఉత్సవ కల్చరల్ డెవలప్మెంట్ సొసైటీ ప్రతినిధులు ధరావత్ రాజేష్ నాయక్, కుర్ర శ్రీనివాస్, బిజ్జాల అనిల్, పొద్దుటూరు గౌరీ శంకర్,ధరావత్ జై సింగ్, సంకటాల సోమేశ్వర్ ,జాటోత్ సురేష్, నడిగడ్డ శ్రీనివాస్, సురేందర్ రెడ్డి, మున్సిపల్ కౌన్సిల ర్లు, వివిధ సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.









## కోమటికుంటలో

# కాంగ్రెస్ ఖాళీ

(మొదటిపేజీ తరువాయి..)

కొంగరి శ్రీకాంత్ వంశీకృష్ణ వ్యవహార శైలి, కాంగ్రెస్ పార్టీ అవలంభిస్తున్న ధోరణి నచ్చక ఆ పార్టీకి రాజీనామా చేసి శనివారం బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు జయంత్ రెడ్డి, పిఏసియస్ ఛైర్మెన్ ఆనంద్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే, డాక్టర్ గువ్వల బాలరాజు సమక్షంలో అచ్చంపేట పట్టణంలోని ఎమ్మెల్యే గువ్వల బాలరాజు స్వగృహమునందు బిఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నుండి బిఆర్ఎస్ పార్టీలో చేరిన వారికి ఎమ్మెల్యే కండువాలు వేసి పార్టీలోకి సాధారణంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా పార్టీలో చేరిన వారు మాట్లాడుతూ....,. రానున్న ఎన్నికల్లో అచ్చంపేటలో కాంగ్రెస్ పార్టీనీ ఒడించడమే తమ ముందున్న లక్ష్యమని, గువ్వల బాలరాజు హ్యాట్రిక్ గెలుపు కోసం తాము నిరంతరం కృషి చేస్తామని తెలిపారు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఏర్పడినప్పటి నుండి పల్లెలు పట్టణాలు అనేక అభివృద్ధి చెందాయని వారన్నారు. సీఎం కేసీఆర్ నేతృత్వంలో తెలంగాణ రాష్ట్రం మరింత అభివృద్ధి చెందుతుందని నమ్మకంతో బిఆర్ఎస్ పార్టీలో చేరడం జరిగింది అన్నారు. మన యువడైనమిక్ లీడర్ గువ్వల బాలరాజ్ తో అచ్చంపేట నియోజకవర్గం అన్ని రంగాల్లో అభివృద్ధి పరచారని గుర్తు చేశారు. రానున్న ఎన్నికల్లో అఖండ మెజారిటీతో ఎమ్మెల్యే గువ్వల బాలరాజు గెలుపు కోసం హ్యాట్రిక్ సాధించే విధంగా నిరంతరం కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ ముఖ్య నేతలు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



## ఎర్రబెల్లి గెలుపు కోరుతూ అన్నారం షరీఫ్ దర్గాలో

# యువజన నాయకుల పూజలు

**పాలకుర్తి, నేటి ఫోకస్ న్యూస్ అక్టోబర్ 24:** పంచాయితీ రాజ్, గ్రామీణాభివృద్ధి ఆర్. డబ్ల్యూ.ఎస్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు లక్ష మెజారిటీతో గెలుపొందాలని పాలకుర్తీ యువజన,విద్యార్థీ నాయకులు అన్నారం షరీఫ్ దర్గాను దర్శించి, పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా కేయూ జేఏసీ వైస్ చైర్మన్, బీ.ఆర్.ఎస్వీ జిల్లా అధ్యక్షులు డాక్టర్ మేడారపు సుధాకర్ మాట్లాడుతూ పాలకుర్తీ గడ్డ పై అద్భుతాలను ఆవిష్కరిస్తూ, పాలకుర్తీ ఆధ్యాత్మిక ప్రాంతంగా అభివృద్ధి చేస్తూ, ఊరూరా రోడ్లు, సాగు,తాగు నీటి వసతితో పాటు, ప్రతి ఇంటికి సంక్షేమ ఫలాలు అందిస్తున్న బీఆర్ఎస్ ప్రభుత్వాన్ని ప్రజలు ఎన్నుకోబోతున్నారని, మంత్రివర్యులు ఎర్రబెల్లి దయాకర్ రావు గారు లక్ష మెజారిటీతో ఘన విజయం సాధిస్తారని కోరుకుంటూ అన్నారం షరీఫ్ దర్గా ఆలయాన్ని సందర్శించి పూజలు చేయడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాలకుర్తీ యువ జన, సోషల్ మీడియా,విద్యార్థీ నాయకులు జల గం నాగరాజు, జోగు కృష్ణ, వంగాల అశోక్, తోకల శోభన్,నవీన్, మహేష్, ఈశ్వర్, రవి, అంజి, అరుణ్, సురేష్, కిరణ్ పాల్గొన్నారు.

## సీఎం సభా స్థలంలో ఏర్పాట్లు

# పరిశీలించిన ఎర్రబెల్లి

(మొదటిపేజీ తరువాయి..)

ప్రాంగణాన్ని, పార్కింగ్ స్థలాన్ని, ఏర్పాట్లను పరిశీలించారు.ప్రజా ఆశీర్వాద సభకు వచ్చే కార్యకర్తలకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా చూడాలని కోరారు.వర్ధన్నపేట నియోజకవర్గంలోని బీఆర్ఎస్ నాయకులు, ప్రజా ప్రతినిధుల బృందం, కార్యకర్తలు భారీ ఎత్తున ప్రజా ఆశీర్వాద సభకు తరలివచ్చి విజయవంతం చేయాలని పేర్కొన్నారు.



# మధ్యం మత్తులో యాక్సిడెంట్..

- పలువురికి గాయాలు

**తొర్రూర్, (నేటి ఫోకస్‌న్యూస్)-అక్టోబర్ 24:** తొర్రూర్ మండలంలోని ఫతేపురంలో బాలమైసమ్మ గుడి సమీపంలో వరంగల్ ఖమ్మం జాతీయ రహదారిపై బైకును ఢీ కొట్టిన కారు ఘటన జరిగింది..బైక్ పై ప్రయాణిస్తున్న డోనికేని కిరణ్.భార్య స్వాతి.ఇద్దరు పిల్లలకు తీవ్ర గాయాలు అయ్యాయి. మద్యం మత్తులో బైక్ ను, కారు డ్రైవర్ నడిపినట్లు స్థానికులు తెలిపారు. గాయపడ్డ వారు దంతాలపల్లి మండలం దాట్ల గ్రామానికి చెందిన వారుగా గుర్తించారు.



# ప్రతిపక్షాలకు డిపాజిట్ గల్లంతు చేస్తాం..

- చేసిన అభివృద్ధే దయన్నను గెలిపిస్తుంది
- మంత్రి దయన్నపై సోషల్ మీడియాలో అసత్య ప్రచారలను తిప్పి కొడతాం
- బీఆర్ఎస్ నియోజకవర్గ సోషల్ మీడియా కో ఆర్డినేటర్ జోగు.గోపి



**పాలకుర్తి, నేటి ఫోకస్ న్యూస్ అక్టోబర్ 24:**

మండల కేంద్రంలోని బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో పాలకుర్తి నియోజకవర్గం బిఆర్ఎస్ పార్టీ సోషల్ మీడియా కో ఆర్డినేటర్ జోగు.గోపి మాట్లాడుతూ.. పాలకుర్తి నియోజకవర్గంలో గత దశాబ్దన్నర కాలంగా మన మంత్రి ఎర్రబెల్లి.దయన్న చేసిన అభివృద్ధే ఆయనను భారీ మెజార్టీతో గెలిపిస్తుందని,, దయన్న ఈ నియోజకవర్గంలో సంక్షేమం, అభివృద్ధి ఫలాలు అందరికి అన్ని స్థాయిల్లో అందేలా అహర్నిశలు అకుంఠిత దీక్షతో కృషిసల్పాడని కొనియాడారు. అన్ని గ్రామాల్లో ప్రతి ఒక్క కుటుంబంలో ఏదో ఒక సంక్షేమ లబ్ధిదారులు ఉండటం దయన్న చలువేనని గుర్తుచేశారు. నేడు అన్ని గ్రామాల్లో అయన చేసిన అభివృద్ధి పనులు మన కళ్ల ముందు సాక్షాత్కరిస్తున్నాయని, దయన్న చేసిన అభివృద్ధే ప్రతిపక్షాలకు డిపాజిట్ గల్లంతు చేస్తుందని అన్నారు. గతానికంటే ఎక్కువ భారీ మెజారిటీతో దయన్నను గెలిపిస్తుందని ఘంటాపతంగా పేర్కొన్నారు. మంత్రి ఎర్రబెల్లి దయన్న పై సోషల్ మీడియా అసత్య ప్రచారాలు చేస్తే ఖబర్దార్ అని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో గర్వఒదుల మల్లేష్, సోషల్ మీడియా మండల కో-ఆర్డినేటర్ పోశాల పవన్ గౌడ్, బిఆర్ఎస్వి మండల అధ్యక్షులు పాలకుర్తి పసులది.వెంకటేష్, మండల యువజన నాయకులు పసులాది.ప్రశాంత్, మండల సోషల్ మీడియా ప్రధాన కార్యదర్శి జంపాల.రాజు, మండల యువజన నాయకులు శంకర్ నాయక్, పందిరిబోయిన.శ్రావణ్, రవి వర్మ, అన్నమయ్య, సంపత్ రెడ్డి, నరేష్, సిద్దు, వెంకటేష్, మధు, శ్రీను, వెంకీ తదితరులు పాల్గొన్నారు.



# కేతిరెడ్డి రంగారెడ్డి నగదు ప్రోత్సహకాలు అందజేత

- సేవా ట్రస్ట్ వ్యవస్థాపకుడు కొండా యాకన్నగౌడ్

**తొర్రూర్, (నేటి ఫోకస్‌న్యూస్)-అక్టోబర్ 24:**

వెంకటాపురంలో మన తెలంగాణ సాంప్రదాయాలు సాంస్కృతిని భావితరాలకు తెలియ జేసేల వెంకటాపురం గ్రామాని కి చెందిన కేతిరెడ్డి రంగారెడ్డి,కుమారుడు కే.మధుకర్ రెడ్డి సహకారం తో వెంకటాపురం సేవా ట్రస్ట్ వ్యవస్థాపకులు కొండ యాకన్నగౌడ్ ఆధ్వర్యం లో సద్దుల బతుకమ్మ పండుగ రోజున ఏడు ఉత్తమ నగదు బహుమతులు కే.రంగా రెడ్డి చేతుల మీదుగా గెలు పొందిన మహిళలకు నగదు బహుమతులు అంద జేయడం జరిగింది.ఈ సందర్భంగా కొండ యాకన్నగౌడ్ మాట్లా డుతూ.. ప్రతి సంవత్సరం వెంకటాపురం గ్రామం లో సేవా ట్రస్ట్ ద్వార బతుకమ్మ పోటీలు నిర్వహించడం జరుగుతుందని మహిళలు, యువ తులు, చిన్నారులు సాంప్రదాయ దుస్తులు ధరించి ఆడుతూ, పాడుతూ బతుకమ్మల చుట్టూ చేరి చిన్న పెద్ద తేడా లేకుండ నృత్యం చేస్తూ సంబరాలు చేశారు.వెంకటాపురం గ్రామం లో కె రంగారెడ్డి సహకారం తో ఎన్నో సేవా కార్యక్రమాలు,సాంస్కృతిక కార్యక్రమాలు చేయడం జరుగుతుంది.ఉన్న ఊరు కు ప్రతి ఒక్కరు తమ వంతు గా బాధ్యత గా ప్రతి ఒక్కరు సహాయ సహకారాలు అందించాలని,మానవత్వం తో ప్రతి ఒక్కరు ముందుకు రావాలని కోరు కోవడం జరిగింది.సేవా ట్రస్ట్ కు రంగారెడ్డి సహాయ సహకారాలు ఎల్లప్పుడూ ఇలాగే కొనసాగాలని కోరు కుంటూ గ్రామ ప్రజల తరపున,ట్రస్ట్ తరపున ధన్యవాదములు తెలియ జేయడం జరిగింది.కార్యక్రమం లో వెంకటాపురం గ్రామ మహిళలు, గ్రామపెద్దలు, యువకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



# ఘనంగా జక్కా చంద్రమోహన్ జన్మదిన వేడుకలు

**హైదరాబాద్, (నేటి ఫోకస్‌న్యూస్)-అక్టోబర్ 24:**

బీసీ భవన్‌లోని ఎంపీ ఆర్.కృష్ణయ్య ఆధ్వర్యంలో ఆర్.కృష్ణయ్య ప్రియ శిష్యుడు బిసి రక్షక్ దళ్ రాష్ట్ర అధ్యక్షుడు జక్కా చంద్రమోహన్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహిం చారు. ఈ సందర్భంగా ఆర్.కృష్ణయ్య మాట్లాడుతూ జక్కా చంద్రమోహన్ గతంలో బీసీ ఫ్రంట్. బీసీ సంఘం రాష్ట్ర కమిటీలలో అధ్యక్షుడిగా పని చేశారని గత 15 సంవత్సరాల నుండి బీసీ సంఘంలో అనేక సమస్యలపై ఎన్నో ఉద్యమాలో పాల్గొన్నారని అన్నారు. జక్కా చంద్రమోహన్ మాట్లాడుతూ.. హైదరాబాద్ బీసీ భవన్లో జన్మదిన వేడుకలు కుటుంబ సమేతంగా జరుపుకోవడం జక్కా చంద్రమోహన్ గారికి సంతోష కరంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో హారిక. చాణిక్య. హిరణ్య రాకేష్ దత్త.బాలయ్య గన్‌మెన్ కృష్ణ పాల్గొన్నారు.



## ఉత్తమ విద్యార్థినీ, విద్యార్థులకు

# ప్రతిభా పురస్కారాలు అందజేత






**తొర్రూర్, నేటి ఫోకస్ న్యూస్ అక్టోబర్ 24:**

పట్టణ కేంద్రంలోని వందేమాతరం ఫౌండేషన్ భవనంలో పోపా ఆధ్వర్యంలో తొర్రూర్ పట్టణ స్థాయి పద్మశాలి ప్రతిభ పురస్కార్-2023 కార్యక్రమం రాపోలు అధ్యక్షతన జరిగింది.. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా స్థానిక డిఎస్పి జి.వెంకటేశ్వర బాబు, మరో ముఖ్య అతిథి వందేమాతరం ఫౌండేషన్ డైరెక్టర్ రవీందర్ హాజరైనారు, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. విద్యార్థులు ఉన్నత స్థానంలో నిలిచేందుకు సన్మార్గాన్ని ఎంచుకొని తల్లిదండ్రులకు, విద్య నేర్పిన గురువులకు కీర్తి ప్రతిష్టలు తీసుకురావాలని ఆదర్శ విలువలు కలిగిన వ్యక్తులుగా జీవితంలో స్థిరపడాలన్నారు. అనంతరం మెడికల్ విభాగంలో ఎంబిబిఎస్,పీజీ,ఎంబీఏ కొండ్ల సందీప్, ఐఐటి , నీట్, విభాగంలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థినీ విద్యార్థులు కొండ్లె శ్రావ్య, రాజశ్రీ, సాత్విక్, వర్షలతో పాటు ఐఐటి, నీట్, విభాగంలో తరుణ్, అభిలాష్, కేశవ్‌లు,ఇంటర్ విభాగంలో మనోజ్, సాయి వర్షిత, వినయ్,వేణుగోపాల్,ఉషశ్రీ, రాహుల్, ప్రణతి,పదవ తరగతి విభాగంలో నాగేశ్వరి, ఉదయ్, శ్రీకర్, రక్షిత్, సత్య మనోహర్, నవీన్, అశ్విని, వైష్ణవి, సాయి కిరణ్ లను విద్యారంగంలో ప్రతిభ కనబరిచి నందుకుగాను , పోలీస్ శాఖలో కానిస్టేబుల్ ప్రభు త్వ ఉద్యోగం సాధించినవారు అడ్డగట్ల ప్రభుదేవ్, దాసరి గణేష్, దాసరి మనోజ్ లను ప్రభుత్వ పాఠశాలలో చదివి పదవ తరగతిలో అత్యుత్తమ విద్యార్థిగా 10 /10 సాధించిన విద్యార్థిని నాగేశ్వరి ని అభినందించి విరాళాలు సేకరించి ఇచ్చిన అనంతరం ప్రతిభా పురస్కార్ అవార్డుతో వీరిని డిఎస్పి వెంకటేశ్వర బాబు, వందేమాతరం ఫౌండే షన్ డైరెక్టర్ రవీందర్ శాలువాతో సత్కరించి సన్మానించారు. కార్యక్రమంలో బుదారపు శ్రీనివా స్, కోట వెంకటేశ్వర్లు, గడ్డం ఈశ్వర్, కూరపాటి సోమయ్య, మిట్ట కోల రవి,కస్తూరి పులిందర్, చిట్యాల వెంకన్న,పెండెం రమేష్,చందా రవీంద్ర కుమార్,జంజిరాల రవీందర్, చిలకమారి భాస్కర్, కొండ్లె ఉమేష్, యెన్నం సరిత,దాసరి సంజయ్, వేముల జగన్, విద్యార్థుల తల్లిదండ్రులు,పద్మశాలి సంఘం ప్రముఖులు,వ్యాపారవేత్తలు పాల్గొన్నారు.



# బాధిత కుటుంబాలకు అండగా ఉంటాం

**తొర్రూర్, (నేటి ఫోకస్‌న్యూస్)-అక్టోబర్ 24:**

బాధిత కుటుంబాలకు అన్ని విధాలా అండగా ఉంటామని కాంగ్రెస్ బీసీ సెల్ మండల అధ్యక్షుడు దీకొండ శ్రీనివాస్, వెలికట్ట కాంగ్రెస్ అధ్యక్షుడు ప్రతి కంఠం దేవేందర్ రాజు తెలిపారు.మండలంలోని వెలికట్ట గ్రామంలో మంగళవారం రాధారపు యాకయ్య మృతిచెందగా భౌతిక కాయాన్ని సందర్శించి బాధిత కుటుంబాన్ని కాంగ్రెస్ నాయకులు పరామర్శించారు. ఈ సందర్భంగా దీకొండ శ్రీనివాస్, దేవేందర్ రాజులు మాట్లాడుతూ.. ఆపదలో ఉన్న వారికి అండగా నిలిచి వారిలో మనోధైర్యం నింపేందుకు కాంగ్రెస్ ఎల్లప్పుడూ సిద్ధంగా ఉంటుందని తెలిపారు. బాధిత కుటుంబాలను కాంగ్రెస్ పార్టీ తరఫున ఆదుకుంటామని తెలిపారు. పార్టీని నమ్ముకున్న కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుకుంటామని పేర్కొన్నారు. ఎవరు అధైర్య పడవద్దని వచ్చేది కాంగ్రెస్ ప్రభుత్వమేనని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మండల యూత్ నాయకులు వీరమనేని రాజు, గ్రామ యూత్ అధ్యక్షులు వీరమనేని రమేష్, సీనియర్ నాయకులు భోగ కమలాకర్, కనుకుంట్ల యాదయ్య, వర్కింగ్ ప్రెసిడెంట్ కొమ్ము సోమన్న, ఎస్టీ సెల్ అధ్యక్షులు మాలోతు వెంకన్న, తదితరులు పాల్గొన్నారు.

# సినిమాలను థియేటర్లలోనే చూడాలి: ఎర్రబెల్లి

**తొర్రూర్, (నేటి ఫోకస్‌న్యూస్)-అక్టోబర్ 24:**

పట్టణ కేంద్రం లోని సినిమాలను థియేటర్లలో చూస్తే వచ్చే ఆనందమే వేరని రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు అన్నారు. పాలకుర్తి నియోజకవర్గం తొర్రూర్ పట్టణంలో పునరుద్ధరించిన అశ్విని సినిమా థియేటర్‌ను మంత్రి ప్రారంభించారు.ఈ సందర్భంగా మంత్రి ‘జయం మనదే’ సినిమాను కొద్దిసేపు వీక్షించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ.. సినిమా నిర్మాణం ఎంతో ఖర్చుతో కూడుకున్న పని అని జనం సినిమాలను థియేటర్లలోనే చూడాలన్నా రు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత సీఎం కేసీఆర్ సినీ పరిశ్రమ అభివృద్ధికి ఎంతో కృషి చేస్తున్నారని చెప్పారు.



మంత్రి వెంట స్థానిక ప్రజాప్రతినిధులు, బీఆర్ఎస్ నాయకులు, తదితరులు ఉన్నారు.